

## రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులపై దుష్ప్రచారం

వర్షాకాలంలోపే పనులు పూర్తి చేస్తామన్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం | 28 మార్చి 2026 | ■ 10 పేజీలు




# కల్యాణ వైభోగమే..

## శ్రీ సీతారాముల కల్యాణమే..!!

రఘువంశ తిలకుడు పెళ్లికొడుకై మెరిసిపోయాడు.. జానకి సిగ్గులమొగ్గయ్యింది.. వారి కల్యాణాన్ని కన్నులారా తిలకించి భక్తులు ఆనందపరవశులయ్యారు.. శుక్రవారం శ్రీరామనవమి ఉత్సవాలు ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం జిల్లాలో కన్నులపండువగా సాగాయి.. చైత్రశుక్ల పునర్వసు నక్షత్రయుక్త మిథున లగ్నం అభిజిత్ ముహూర్తాన పలు రామాలయాల్లో సీతారాముల కల్యాణ వేడుకలు నేత్రపర్వంగా జరిగాయి.. పలువురు ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముత్యాల తలంబ్రాలను, పట్టు వస్త్రాలను సమర్పించారు. రామనామ స్మరణతో రామాలయాలన్నీ మారుమోగాయి. వేద పండితుల మంత్రోచ్ఛరణలతో.. కల్యాణ క్రతువు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద దంపతులు మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం పాలచెట్టు ప్రాంతంలోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

- వైభవంగా శ్రీరామనవమి ■ సకల గుణాభిరాముడు.. జానకీ ప్రాణనాథుడు
- కన్నులపండువగా సీతమ్మ, రామయ్య కల్యాణోత్సవాలు
- పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ప్రముఖులు
- తన్మయత్వంతో తిలకించిన భక్తజనం ■ ఆలయాల్లో కిక్కిరిసిన జనం
- ప్రత్యేక పూజలు చేసిన మంత్రి వివేక్ ■ ప్రజాప్రతినిధులు, అధికారులు..



## హిందూ పండుగలపై ఆంక్షలు ఎందుకు?

- హిందువులు పండుగలు జరుపుకోవాలన్నా పోలీసుల అనుమతి తీసుకోవాలా?
- మెజార్టీలు ఉన్న చోట ఆంక్షలు పెట్టడం సిగ్గుచేటు ■ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ధ్వజం
- పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం ■ నేడు నిర్మల్ బంద్‌కు మహేశ్వర్ రెడ్డి పిలుపు

భారతదేశం వంటి హిందూ దేశంలో హిందువులు పండుగలను, ఉత్సవాలను జరుపుకోవడానికి కూడా పోలీసుల అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. మెజార్టీ ప్రజలున్న చోట హిందూ పండుగలపై ఆంక్షలు విధించడం, పోలీసుల కనుసన్నల్లో ఉత్సవాలు జరుపుకోవాలని సూచించడం సిగ్గుచేటని ఆయన ధ్వజమెత్తారు.

జాతీయస్థాయిలో మరోసారి

## నిర్మల్ జిల్లా సత్తా

- కలెక్టర్ సహా ముగ్గురు జిల్లా అధికారులకు స్కోచ్ అవార్డులు
- నేడు ఢిల్లీలో అవార్డుల ప్రదానం

జాతీయస్థాయిలో నిర్మల్ బ్రాండ్ మోత మోగింది. కలెక్టర్ సహా ముగ్గురు జిల్లా అధికారులు ప్రతిభను కేంద్రం గుర్తించింది. జాతీయస్థాయి ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డులను నిర్మల్ జిల్లా సొంతం చేసుకోబోతున్నది. శనివారం ఢిల్లీలో జరుగుతున్న అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రుల చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ సహా ముగ్గురు అధికారులు ఈ అవార్డులను అందుకోబోతున్నారు.





## కనులు తిలకించె.. తనువు పులకించె

- భైంసా పట్టణంలో కదిలిన రామదండు
- ఆకట్టుకున్న యువకుల నృత్యాలు
- శ్రీ రాముని విగ్రహంతో శోభాయాత్ర
- పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పటేల్
- పట్టణంలో పోలీసుల భారీ బందోబస్తు..

నరుడై భూమిపై నడయాడిన జగదానంద కారకుడు.. జానకీవల్లభుడిగా మారే అపురూప దృశ్యాన్ని తిలకించి జనం ఆనంద పారవశ్యంలో మునిగిపోయారు. నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణ వేడుకలు కమనీయంగా నిర్వహించారు. మరో వైపు శ్రీరామ ఉత్సవ సమితి, శ్రీరామ్ యువసేన ఆధ్వర్యంలో పట్టణంలో శ్రీరామ శోభాయాత్ర జైశ్రీరాం.. జైజై శ్రీరాం నామస్మరణతో హోరెత్తాయి.



## నిందితులపై కఠిన చర్యలు

- వైద్యుడిపై దాడి ఘటనపై కలెక్టర్ సీరియస్
- వైద్య సేవలకు ఎటువంటి అంతరాయం లేదు
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..

## గజానన్ హత్య కేసు గుట్టురట్టు

- వివాహేతర సంబంధమే కారణం
- మద్యం తాగించి, సీసాలతో దాడి చేసి దారుణ హత్య
- వివరాలు వెల్లడించిన నిర్మల్ ఏఎస్పీ సాయికిరణ్

## శ్రీరాముని జీవితం

# మనందరికీ ఆదర్శనీయం








- మంత్రి గడ్డం వివేకానంద
- సీతారాముల కళ్యాణంలో మంత్రి
- మందమర్రి మున్సిపాలిటీ అభివృద్ధికిరూ.30 కోట్లు
- నీతి,నిజాయితీలే రాముడి మార్గం..అదే మా లక్ష్యం
- వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట చర్యలు

మందమర్రి, మార్చి 27 (ప్రభాత సమాచారం)

శ్రీరాముడు ఆచరించిన జీవితం మన అందరికీ ఆదర్శనీయమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని మందమర్రి మండలం పాలచెట్టు ప్రాంతంలో గల శ్రీ పంచ ముఖ ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర మంత్రి సతీమణి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహసిల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు లతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలకు సేవలు అందిస్తామని తెలిపారు. శ్రీరాముడు నీతి, నిజాయితీ ఆచరించి ఆదర్శనీయంగా నిలిచారని, ఆధ్యాత్మిక మార్గం ద్వారా మనశాంతి కలుగుతుందని తెలిపారు. శ్రీరాముని ఆశయాలను అందరం అనుసరించాలని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో ప్రజల సౌకర్యార్థం సిసి రోడ్డు, మురుగు కాలువ వ్యవస్థను అభివృద్ధి చేసి ప్రజలకు వేసవిలో త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం జరుగుతుందని, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక మనిషి జీవన విధానాన్ని శ్రీరాముడు ఆచరించి చూపారని, నీతి, నిజాయితీ కలిగి ఉండాలని తెలిపారు. శ్రీరాముడు ఆచరించిన జీవన విధానం అందరికీ ఆదర్శంగా నిలిచిందన్నారు. శ్రీరాముడి స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం మంత్రి జిల్లాలోని క్యాతనపల్లి, మందమర్రి మున్సిపాలిటీ, జైపూర్, భీమారం, చెన్నూర్, కోటపల్లి మండలాలలో ఏర్పాటు చేసిన కార్య క్ర మాలకు హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే చెరువులకు మహర్దశ



- జాతికుంట చెరువు సుందరీకరణ
- రూ. 1కోటి 56 లక్షలతో చెరువు పనులు
- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

బెల్లంపల్లి, మార్చి 27 (ప్రభాత సమాచారం)

కాంగ్రెస్ ప్రభుత్వం తోనే చెరువులకు మహర్దశ అని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి మున్సిపాలిటీలోని జాతి కుంట చెరువు సుందరీకరణ పనులకు ఎమ్మెల్యే చేతులమీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బెల్లంపల్లి పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తోందని అన్నారు. జాతి కుంట చెరువు సుందరీకరణ కొరకు ప్రభుత్వం రూ. 1.56 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. చెరువు సుందరీకరణ పనులు పూర్తయిన తర్వాత ఈ ప్రాంతం మరింత ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతరించుకుంటుందని అన్నారు. చెరువు పరిసర ప్రాంతాలను పచ్చదనాన్ని పెంపొందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. త్వరలోనే చెరువు సుందరీకరణ పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బెల్లంపల్లి పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడం కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. బెల్లంపల్లి పట్టణంతో పాటు నియోజకవర్గంలోని మండలాల అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లేందుకు నిరంతర కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నియోజకవర్గం అభివృద్ధితో పాటు సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పని చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ స్పష్టం చేశారు. పట్టణంలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావలని ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, మున్సిపల్ చైర్మన్ దావ.స్వాతి రమేష్, కౌన్సిలర్లు కంకటి. ప్రణీత, కాంపెల్లి. రాజం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ఇన్నాళ్లు శాంతియుతంగా ఉన్నాం..

# ఇక నుంచి సహించం

### బీజేఎల్పీ నేత ఏలేటి కీలక వ్యాఖ్యలు

### రేపు నిర్మల్ బంద్.. ఎమ్మెల్యే ఏలేటి పిలుపు

నిర్మల్, మార్చి 27 (ప్రభాత సమాచారం)

బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నిర్మల్ పట్టణంలో ఆయన మీడియాతో మాట్లాడారు. హిందూ పండుగలకు, ఉత్సవాలకు పోలీసులు అనుమతి ఇవ్వడం లేదని అన్నారు. కోర్టులకు వెళ్లి అనుమతులు తెచ్చుకోవాల్సిన పరిస్థితులు దాపురించారని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా హిందువులపై దాడులు జరుగుతున్నాయని.. అయినా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదు, చర్యలు లేవని మండిపడ్డారు. ముఖ్యంగా నిర్మల్ ఎస్పీ హిందువులపైనే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. దమ్ముంటే గంజాయి, డ్రగ్స్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్పీపై చర్యల కోసం అసెంబ్లీలో ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇన్నాళ్లు శాంతి యుతంగా ఉన్నాం.. ఇక నుంచి సహించం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో జరుగుతున్న పరిణామాలు అన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో శనివారం బంద్ పిలుపు ఇచ్చినట్లు నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రకటించారు. నిర్మల్‌లో హిందువులపై వరుస దాడులు జరుగుతున్నాయని, తాజాగా నిర్మల్ పిల్లల వైద్యుడు డాక్టర్ సంతోష్ రాజ్ పైన దాడి జరిగిందని ఆయన పేర్కొన్నారు. వీటిని నిరసిస్తూ శనివారం బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు చెప్పారు. డాక్టర్ సంతోష్ రాజ్‌పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బంద్‌కు అన్ని వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, ప్రజలు, స్వచ్ఛందంగా మద్దతు ఇచ్చి బంద్‌లో పాల్గొనాలని ఆయన కోరారు.



# జిల్లాలో గ్యాస్ కొరత లేదు

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్, మార్చి 27 (ప్రభాత సమాచారం)

జిల్లాలో ప్రజల అవసరాలకు సరిపడినన్ని గ్యాస్ సిలిండర్‌లు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ప్రజలు తమ అవసరాలకు సిలిండర్‌లు బుక్ చేసుకున్న నిర్ణీత గడువులోపు డోర్ డెలివరీ చేయబడతాయని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల కోసం ఏజెన్సీల వద్దకు వెళ్లవలసిన పనిలేదని అన్నారు. ఎక్కడ కూడా గ్యాస్ కొరత లేదని, గ్యాస్ కొరత అంటూ వస్తున్న అసత్య వార్తలను ప్రజలు ఎట్టి పరిస్థితులలో నమ్మరాదని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా కోరారు.

# ఈ నెల 29న 'ఉల్లాస్' అక్షరాస్యత పరీక్ష

### జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం



మంచిర్యాల, మార్చి 27 (ప్రభాత సమాచారం)

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఉల్లాస్' పథకంలో భాగంగా అక్షరాస్యత పరీక్షను ఈ నెల 29న (29-03-2026) నిర్వహించనున్నట్లు మంచిర్యాల జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి ఎ.పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది అక్టోబరు నెల నుండి జిల్లాలోని వివిధ అక్షర కేంద్రాల్లో చదువు నేర్చుకుంటున్న అభ్యాసకుల కోసం ఈ పునాది అక్షరాస్యత మరియు సంఖ్యా జ్ఞాన పరీక్ష అన్ని గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉల్లాస్ కార్యక్ర మంలో భాగంగా అక్షరాలు నేర్చుకున్న అభ్యాసకులందరూ విధిగా ఈ పరీక్షకు హాజరు కావాలని కోరారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత సిబ్బందిని సంప్రదించి, వెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేసి, అభ్యాసకులు పెద్ద సంఖ్యలో పరీక్షకు హాజరయ్యేలా కృషి చేయాలని, ఈ విద్యా యజ్ఞాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# క్యాన్సర్‌తో బాధపడుతున్న మహేష్‌కు సాయం



జన్నారం, మార్చి 27 (ప్రభాత సమాచారం)

జన్నారం మండలంలోని పొన్కల్ గ్రామపంచాయతీ పరిధిలో సుందరయ్య నగర్ కాలనీకి చెందిన శనగరపు మహేష్ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న శనిగారపు మహేష్ ను వారి స్వగృహం నందు పరామర్శించి వారికి 18300/- రూపాయాలను ఆర్థిక సహాయంగా అందజేసిన మహేంద్ర సంఘం నాయకులు 2000 రూపాయలు ప్రెస్ క్లబ్ తరుపున అందజేశారు. కార్యక్రమంలో నరసయ్య, మల్లయ్య, రాజన్న, కనకయ్య, కిషన్, గోపాల్, అంజయ్య, మహేందర్, శ్రీనివాస్, కృష్ణ, సతీష్, శంకర్, సుధాకర్ పాల్గొన్నారు.







### శ్రీరామనవమి ర్యాలీకి

# పటిష్ట బందోబస్తు ఏర్పాటు

- డ్రోన్, సీసీటీవీ కెమెరాల తో పర్యవేక్షణ
- బందోబస్తులో పాల్గొననున్న 300 మంది సిబ్బంది
- ప్రధాన కూడళ్ళకుండా కొనసాగనున్న ర్యాలీ
- సిబ్బందికి సూచనలు ఇచ్చిన ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ పట్టణంలో నిర్వహించబడనున్న ర్యాలీకి జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. స్థానిక టీఎన్జీవో గార్డెన్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన కూడళ్ళు, ముఖ్య మార్గాల వెంట ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయబడింది. ర్యాలీ సజావుగా, శాంతియుతంగా కొనసాగేందుకు సుమారు 300 మంది పోలీసు సిబ్బంది బందోబస్తులో పాల్గొననున్నారు అని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలుగా డ్రోన్ కెమెరాలు, సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ నిర్వహించబడుతుంది అని అన్నారు. విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే ర్యాలీలో పాల్గొనే భక్తులు, నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పోలీసు శాఖ తరపున ప్రజల భద్రతకు అన్ని విధాల చర్యలు తీసుకున్నామని, ప్రజలు నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. డ్రోన్ కెమెరా సిసి కెమెరా ద్వారా జిల్లా ఎస్పీ ర్యాలీ ప్రశాంతంగా కొనసాగేలా ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్రావు, శిక్షణ ఐపీఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీ పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్ర వర్ధన్, సిఐలు ఎస్ఐలు ఆర్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గం ఏర్పాటు కోసం ఏప్రిల్ 6న చలో మంచిర్యాల



**జన్నారం, మార్చి 27 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో గల ప్రెస్ క్లబ్ లో వివిధ పార్టీలు ప్రజా సంఘాలు సామాజిక వేత్తలు మేధావులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది రౌండ్ టేబుల్ సమావేశంలో ముందుగా జన్నారం అసెంబ్లీ నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ జన్నారం అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు చేస్తే ఇక్కడి ప్రజలకు వ్యాపారస్తులకు విద్యార్తి యువకులకు అబివృద్ధి ఏ విధంగా చెందుతుంది అనేక అంశాలపై మాట్లాడినారు అదేవిధంగా రిటైడ్ ఉద్యోగులు జన్నారం డెవలప్ మెంట్ అధ్యక్షులు శ్రీరాముల కొండయ్య మాట్లాడుతూ టైగర్ జోన్ ఏర్పడక ముందు తరువాత జన్నారం మండల ప్రజల పరిస్థితులు ఏ విధంగా ఉందో పూర్తిగా వివరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కనికారం అశోక్ అసెంబ్లీ నియోజకవర్గం కావాలంటే ప్రతి ఒక్కరు ఉద్యమాలలో పాల్గొనాలని కోరారు లేకుంటే భవిష్యత్‌లో జన్నారమే కనుమరుగయే పరిస్తితి ఉందన్నారు. అదేవిధంగా సర్పంచుల పోరం మండల ప్రధాన కార్యదర్శి పవార్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులందరం ఉద్యమాలలో పాల్గొంటామని గ్రామ పంచాయతీలలో తీర్మానాలు చేస్తామని ప్రత్యేక్షంగా ఉద్యమాలలో పాల్గొంటామని అన్నారు వడ్డెర సంఘం మండల అధ్యక్షులు బొంతల లక్ష్మణ్ మాట్లాడుతు టైగర్ జోన్ ఏర్పడి మా వృత్తినే దెబ్బ తీసిందని పనులు లేక పస్తులు ఉండే పరిస్తితి వచ్చిందని అన్నారు మహేంద్ర సంఘం మండల కార్యదర్శి కోడిజుట్టు రాజన్న మాట్లాడుతు మా కులం వెదురు బొంగు పై అడవి ఉత్పతులపై ఆధారపడి జీవిస్తే అసలు వృత్తే కనుమరుగు అయే పరిస్తితి ఉందని అన్నారు సీపీఎం మండల కార్యదర్శి కొండగుర్ల లింగన్న మాట్లాడుతు ఏది ఏమైన ఉద్యమాల ద్వారానే అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడుతుందని అన్నారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లా మాట్లాడుతు టైగర్ జోన్ పేరుతో అడవిని నమ్ముకొని ఉన్న ఆదివాసులన్దర్ని అడవి నుండి తరుముతున్నారని కనీసం వారికి జీవనోపాధి లేకుండ పోయిందని అన్నారు మహిళా సంఘం నాయకురాలు జయ మాట్లాడుతూ పోరాటంలో మహిళలను అందర్నీ దించుతామని అన్నారు. సామాజిక కార్యకర్తలు కొండపల్లి మహేష్ మామిడి విజయ్ రిటైడ్ ఉద్యోగుల సంఘం మండల ఉపాధ్యక్షులు కూకటికారి బుచ్చన్న మాట్లాడుతు రిటైడ్ ఉద్యోగులందరు ఈ పోరాటంలో పాల్గొంటామని అన్నారు సీఐటీయూ నాయకులు దాసండ్ల రాజన్న అంబటి లక్ష్మణ్ లు తదితరులు పాల్గొని వారి వారి అభిప్రాయాలు చెప్పుతూ ఉద్యమాలు చేయాలని అందులో ముందు ఉంటామని చెప్పినారు. అదేవిధంగా ఏప్రిల్ మొదటి వారంలో జన్నారం మండలంలో ఉన్న ప్రజా ప్రతినిధులతో సమావేశం ఉంటుందని సాధన కమిటీ అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ అన్నారు ఏప్రిల్ 6న పెద్ద ఎత్తున చలో మంచిర్యాల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలని కోరారు మరియు జన్నారం మండల ప్రజలు ప్రతి ఒక్కరు స్మార్ట్ పోన్ లలో పేస్ బుక్ ట్విట్టర్ వాట్సఫ్ ఇన్స్టాగ్రామ్ స్టేటస్ లో జన్నారం ను అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు చేయాలని అందరు పెట్టుకోవాలని గవ్వల శ్రీకాంత్ కోరారు.




### డిగ్రీ కళాశాలల

# బంద్ విజయవంతం

**ఆసిఫాబాద్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**

విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో గురువారం డిగ్రీ కళాశాలల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించిన రూ.10వేల కోట్లకుపైగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌కు సంబంధించిన రూ.218 కోట్ల పెండింగ్ బిల్లులను కూడా చెల్లించాలని కోరారు. విద్యారంగానికి కనీసం 20శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో షేక్ సమీర్, జగజంపుల తరుణ్, శివశంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగ శ్రీ సీతారాముల కల్యాణం

### అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు - సీతారామ నామస్మరణతో మారుమోగిన ఆలయాలు

**సారంగాపూర్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని స్వర్ణ కోదండ రామాలయం, జామ్ పట్టాభి రామాలయంలలో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా ఆడెల్లి శ్రీ పోచమ్మ ఆలయం తరపున చైర్మెన్ సింగం భోజగౌడ్, ఈఓ భూమయ్య లుపట్టు వస్త్రములు సమర్పించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి పారిశ్రామిక వేత్త అల్లోల మురళీధర్ రెడ్డి సీతారాములను దర్శించి కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్బంగా ఆలయ పూజారి చే ఆశీర్వాదాలు పొందారు. కమనీయమైన కళ్యాణఉత్సవాకి మండలంలోని ఆయా గ్రామాల భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. వీరి వెంటా మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ అట్ల మైపాల్ రెడ్డి, నాయకులు పాకాల రామచందర్, డి రాజేశ్వర్ సర్పంచ్ మల్లేష్, మాధవరావు, బోజరెడ్డి, రాజేశ్వర్ రాజు రావు, వినయ్, నారాయణరెడ్డి, గంగాధర్ భోజన్న, ప్రవీణ్ గౌడ్, తదితరులున్నారు.





### కన్నుల పండుగగా
## శ్రీ సీతారాముల కల్యాణం

**లక్ష్మణచాంద, మార్చి 27 (ప్రభాత సమాచారం)** మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ ఆలయాలు రాముని ఆలయాల్లో ఉదయం నుండి పూజలు నిర్వహించారు. హనుమాన్ భక్తులు గ్రామాల్లో ఉత్సవ ర్యాలీ నిర్వహించారు. చామనపల్లి వడ్యాల్ పీచర పార్పెల్లి టైగర్ గ్రామాల్లో వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ సందర్భంగా చామనపల్లి ఆలయానికి భక్తుల పెద్ద ఎత్తున తరలివచారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు. అయిట్ల లక్ష్మి సుదర్శన్ పసుపుల నరేష్ అబ్బటి పుష్ప రాజేశ్వర్ ఉప ఉప సర్పంచ్ లు విద్యాసాగర్ రెడ్డి రవీందర్ గంగారెడ్డి వీడిసి సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఎస్సీ రుణాల దరఖాస్తు గడువు
## ఏప్రిల్ 2 వరకు పొడిగింపు

**నిర్మల్, మార్చి 27 (ప్రభాత సమాచారం)** షెడ్యూల్డ్ కులాల ఆర్థిక సహాయ పథకం రుణాల గడువును ఏప్రిల్ 2వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బత్తుల రంజిత్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని వారు కోరారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకొని ఎస్సీ నిరుద్యోగ యువతి యువకులు, మరియు రైతులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి మాట్లాడుతూ... జిల్లా అంబేడ్కర్ యువజన సంఘం అధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కి గడువు పెంచమని కోరడంతో వారు తొందరగా స్పందించి దరఖాస్తు గడువుని పెంచడం జరిగింది అని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కి ఎస్సీ కార్పొరేషన్ ఈ డి శంకర్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఈ పురుషోత్తం, ఎలుమల రాజేశ్వర్, మట్ట గంగాధర్, మాదస్తు భూమేష్, సింగారి జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## గాలివాన బీభత్సం

**ఆదిలాబాద్, మార్చి 27 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం సాయంత్రం వీచిన బలమైన గాలుల కారణంగా, టీచర్స్ కాలనీలోని హనుమాన్ మందిరంలో రామనవమి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం వద్ద అగ్నిప్రమాదం సంభవించింది. సాయంత్రం సమయంలో గాలి దుమారం తీవ్రమవడంతో, అన్నదాన కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన పొయ్యిలోని నిప్పురవ్వలు ఎగిసి పడి, అక్కడ ఉన్న టెంటు పూర్తిగా అగ్నికి ఆహుతైంది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో నిర్వాహకులు ఒక్కసారిగా ఊపిరిపీల్చుకున్నారు. అనంతరం ఆలయంలో యథావిధిగా కార్యక్రమాలు కొనసాగాయి.

# నేత్ర పర్వంగా రాములోరి కల్యాణ.. ఎమ్మెల్యే గడ్డం వినోద్ దంపతులు

**బెల్లంపల్లి, మార్చి 27 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోశ్రీ కోదండ రామాలయంలో శ్రీరామ నవమి అట్టహాసంగా జరిగింది. 11 గంటలకు కల్యాణ వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. వేదపండితులు మంత్రోచ్ఛరణాల మధ్య సీతారాముల కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే గడ్డం వినోద్, రమాదేవి, మునిసిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్, రామాలయం కమిటీ చైర్మన్ బండిరాము, మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ స్వరూప, రామాలయం కమిటీ డైరెక్టర్లు వివాహ హోత్సవం వేదికపై కూర్చున్నారు. వేలాది మంది భక్తుల మధ్య సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది.



బెల్లంపల్లి మునిసిపల్ మాజీ చైర్మన్ సూరిబాబు, నాయకులు చిలుముల శంకర్, మునిమంద రమేష్,కాంగ్రెస్ ప్రధాన నాయకులు జమ్మికుంట విజయ్ కుమార్, బండి ప్రభాకర్, మునిసిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్, వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు,ఎస్ఐ కిరణ్ కుమార్, పోలీసు సిబ్బంది వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు బందోబస్తును నిర్వహించారు. సీతారాముల కల్యాణ వేడుకల్ని పురస్కరించుకొని భక్తు లకు స్వచ్ఛంద సంస్థలు సేవలు అందించారు. మజ్జిగ, అంబలి, రస్నా, అందించారు. మార్వాడి యువ మంచ్, తిలక్ వాకర్ అసోసియేషన్, గౌస్ ఏ అజమ్ వెల్ఫర్ అసోసియేషన్ నేతృత్వంలో సేవలు అందించారు. ఇదిలా ఉండగా కళ్యాణ వేడుకలకు వచ్చిన భక్తులకు ఆర్యవైశ్య సం ఘం ఆధ్వర్యంలో టీటీడీ కళ్యాణ మండపంలో మహా అన్నదా నం చేశారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు.

# వైద్యుడుపై దాడి చేసే వారిని శిక్షించాలి

**నిర్మల్, మార్చి 27 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎల్ఆర్ పిల్లల వైద్యులు సంతోష్ రాజ్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపీలు నిరసన తెలిపారు. నిర్మల్ రూలర్ సోన్ కుంటాల దిలావర్‌పూర్ తదితర మండలాలు ఆర్ఎంపి వైద్యులు నల్లబ్యాడ్జిలు ధరించి హానిక పోలీస్ స్టేషన్లో చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీలు పోశెట్టి రమేష్ జగదీశ్వర్ తదితరులు ఉన్నారు.



# కుభీర్‌లో కన్నుల పండువగా సీతారాముల కల్యాణం



**కుభీర్, మార్చి 27 (ప్రభాత సమాచారం)** శ్రీరామనవమి పండుగ సందర్భంగా కుభీర్ మండలంతో పాటు నిఘ్వ, పార్డి (కె) పార్డి (బీ) మాలేగాం, సోనారి తదితర గ్రామాలలో శుక్రవారం సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. నిఘ్వ గ్రామంలోని శ్రీ మహాదేవ ఆలయం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కల్యాణాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎం సందీప్, నాగేష్ మహారాజ్ బృందం ఆధ్వర్యంలో పంచలోహాలతో చేసిన సీతారామ లక్ష్మణ సహిత విగ్రహాలకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన వస్త్రాలంకరణ చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు నిమ్మల రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఏ దేవిదాస్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, భక్తులు తరలిరాగా గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. ఆలయ అర్చకుల మంత్రోచ్ఛాలల మధ్య శ్రీరాముని జననం, ఊయలలో శ్రీరాముని లాలించడం వైభవంగా నిర్వహించారు . అనంతరం ఉదయం సీతారాముల మూర్తులను పల్లకిలో ముస్తాబు చేసి గ్రామంలోని వీధుల గుండా ఊరేగించారు. అనంతరం పండితుల వేదమంత్రోచ్ఛరణల మధ్య సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మెంచు రమేష్, ఉప సర్పంచ్ దిగు పటేల్, తదితరులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు.



# శ్రీరాముని జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం



**రామకృష్ణాపూర్, మార్చి 27 (ప్రభాత సమాచారం)** శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యటించారు. ఈ సందర్భంగా కొత్త తిమ్మాపూర్, పాత తిమ్మాపూర్, అమ్మ గార్డెన్‌తో పాటు క్యాతనపల్లిలోని పలు హనుమాన్ ఆలయాలను మంత్రి వివేక్ వెంకటస్వామి, ఆయన సతీమణి సరోజాతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా, తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. సీతారాముల వంటి ఆదర్శ దంపతులు ఈ విశ్వంలో లేరని, రాముడు చూపిన మార్గం మనందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. కుటుంబ విలువలు, ధర్మపాలన, కష్టకాలంలో జీవన విధానం ఎలా ఉండాలో శ్రీరాముడు తన జీవితంతో చూపించాడని పేర్కొన్నారు. శ్రీరామ రాజ్యం ద్వారా ప్రజలకు ఆదర్శ పరిపాలనను అందించిన మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.



### జై శ్రీరామ్ నినాదాలతో
## మార్మోగిన పురవీధులు

**తాండూర్, మార్చి 27 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో శ్రీరామనవమి వేడుకలను భక్తి, ఉత్సాహాలతో అంగరంగా వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం పల్లకిసేవతో ప్రారంభమైన శోభాయాత్రలు పట్టణమంతా సందడి నింపాయి. ఆలయ కమిటీ నిర్వాహకులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు సంయుక్తంగా ఈ శోభాయాత్రలను నిర్వహించారు. ఈ శోభాయాత్రలో పెద్ద సంఖ్యలో భక్తులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీధులన్నీ జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా శోభాయాత్ర ముగియడం పట్ల ఆలయ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

### సగం మంది బడిలో
## సగం మంది ఇంట్లో

**కాగజ్‌నగర్, మార్చి 27 (ప్రభాత సమాచారం)** వార్షిక పరీక్షల మధ్య విరామంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వ హించే ప్రత్యేక తరగతులకు సగం మంది మాత్రమే హాజరవుతున్నారు. ప్రతి విద్యార్థికి పదో తరగతి కీల కం. భవితను నిర్దేశించేది కావడంతో ఉత్తమ మా ర్కులతో ఉత్తీర్ణులు కావాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆశిస్తుంటారు. ఈ నెల 14న పదో తంగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 16 వరకు కొనసాగ నున్నాయి. ఒక్కో పరీక్షకు మూడు, నాలుగు రోజుల వ్యవధి ఉంది. దీంతో విద్యార్థులు ఇంటిపట్టున కూర్చొని చదవలేరన్న ఉద్దేశంతో పాఠశాలల్లో ప్రత్యేక తరగతుల నిర్వహణకు విద్యాశాఖ ఆదేశించింది. కానీ జిల్లాలో చాలా చోట్ల విద్యార్థులు సరిగా హాజరు కావడంలేదు. ఇప్పటి వరకు మూడు సబ్జెక్టులు పూర్తయ్యాయి. 28న గణితం, ఏప్రిల్ 2న ఫిజికల్ సైన్స్, 7న బయోసైన్స్, 13న సాంఘిక శాస్త్రం పరీక్షలు ఉన్నాయి. ప్రతి పరీక్షకు మూడు, నాలుగు రోజుల వ్యవధి ఉంది. పరీక్షలేని రోజుల్లో పాఠశాలకు హాజరైతే ఉపాధ్యాయు ల పర్యవేక్షణలో చదువుకునే వీలుంటుంది. ఈ విషయంలో మార్పు రావాల్సిన అవసరం ఉంది.



## లోక కల్యాణార్థం
# జానకి రాముల కల్యాణం

- అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు
- సీతారామ నామస్మరణతో మారుమోగిన ఆలయాలు
- భక్తులతో పోటెత్తిన ఆలయాలు..
- పాల్గొన్న ప్రముఖులు, ప్రజాప్రతినిధులు



**ఆసిఫాబాద్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**
శ్రీరామనవమి వేడుకలను పురస్క రించుకొని జిల్లా కేంద్రం లోని జన్కాపూర్ కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ కమి టీ ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పా ట్లు చేశారు. ఉదయం నుంచి వేద పండితులు ప్రత్యేక పూజ లు నిర్వహించారు. వేద పండితుడు నిమ్మకంటి సంతోష్‌శర్మ ఆధ్వర్యంలో పురోషితులు శీరిష్‌శర్మ, రాజశేఖరశర్మ, మహే ష్‌శర్మ, పూర్ణ చందర్, అభయ్ ఆచార్య, నరేష్‌శర్మ, విజ య్‌కుమార్, అనంద్ అచార్య, తిరుపతి చారి కల్యాణం సం దర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. బ్రాహ్మణవాడలోని కేశవ నాథ ఆలయం నుంచి జన్కాపూర్‌లోని కోదండరామాల యం వరకు ఉత్సవ విగ్రహలతో శోభాయాత్ర నిర్వహించా రు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి తనయు డు కోవసాయినాథ్-హారిక దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సీతారాముల కల్యాణానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివ చ్చారు. ఆలయ ప్రాంగణంలో హను మాన్ దీక్ష స్వాములు, భక్తుల "జైశ్రీరాం" నినాదాలతో మారుమోగింది. వేదపండి తుడు నిమ్మకంటి సంతోష్‌శర్మ ఆధ్వర్యంలో అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. కోదండ రామాలయం అవరణలో నిర్వహించిన సీతారాముల కల్యాణ వేడుకలకు ముఖ్య అతిథిగా కలెక్టర్ హరిత హాజరయ్యారు. కల్యాణానికి పక డ్బందీ ఏర్పాట్లు చేసిన నిర్వాహకులను కలెక్టర్ అభినం దించారు. మైనార్టీలు, కౌన్సిలర్ వినోద్, వాసవిక్లబ్, సాయిని లక్ష్మయ్య స్మారకార్థం, కాట్‌కార్ బాలాజీ, సంతోషిమాత వాటర్‌ప్లాంట్ నిర్వహకులు, విష్ణుగ్రాండ్ లాడ్జి నిర్వహ కు లు, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తాగునీరు, మజ్జిగ, పండ్లు పంపిణీ చేశారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సీఐ బాలాజీ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్సైలు కొమరయ్య, కమ లాకర్, బొజ్జిరావు, పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిప ల్ చైర్మన్ మెంగ్రె అకాష్, వైస్ చైర్మన్ ఆహ్మ ద్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఇరుకుల్ల మంగ, డీసీసీ అధ్యక్షురాలు సుగుణక్క, కౌన్సిలర్లు వెం కన్న, భారతి, దూడల లక్ష్మి, వినోద్, బీజేపీ నాయకులు అరిగెల నాగేశ్వర్‌రావు, ఖండ్రే విశాల్, మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గౌడ్, మార్కె ట్ కమిటీ మాజీ ఛైర్మన్ గాదవేణి మల్లేష్, సర్పంచులు పోచయ్య, రాజన్న, ఆలయ కమి టీ అధ్యక్షుడు సత్యనారాయణ, కమిటీ సభ్యులు భద్రయ్య, శైలేందర్, యాదగిరి, చందు, జగన్, నాగరాజు పాల్గొన్నారు.



## ఘనంగా రాములోరి కల్యాణం

**తాండూర్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో శుక్రవారం శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆయా దేవాలయాల లో కల్యాణ మహోత్సవ వేడుకలను వేద పండితులు వైభవంగా నిర్వహించారు. కల్యాణమహోత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, హనుమాన్ మాలా దీక్షదారులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు, యూత్ మండలీల సభ్యులు శ్రీరాముని ప్రతిమ, జెండాలు చేతబూని వాహనాల ర్యాలీతో, పల్లకి సేవలతో కలిసి భారీ శోభాయాత్ర నిర్వహించారు. ప్రజలు కల్యాణ మహోత్సవాలలో పాల్గొని పూజలు నిర్వహించారు. కల్యాణ మహోత్సవానంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, బెల్లం పాణకం, వడపప్పు వితరణ చేశారు.

## అట్టహాసంగా శ్రీరామ శోభాయాత్ర

**బెల్లంపల్లి, మార్చి 27 (ప్రభాత సమాచారం)**
శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని బెల్లంపల్లి పట్టణంలోని 17వ వార్డులో నిర్వహించిన శ్రీరామ శోభాయాత్రను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి జెండా ఊపి ప్రారంభించారు. ఈ శోభా యాత్ర శ్రీ పంచముఖి ఆంజనేయస్వామి దేవాలయం నుంచి ప్రారంభమై పాత బస్టాండ్ మీదుగా శ్రీ కోదండ రామాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడారు. శ్రీరామనవమి పర్వదినం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక న్నారు. శ్రీరాముడి ఆచరణీయమైన జీవన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో స త్యం, ధర్మం, న్యాయం నిలవాలంటే శ్రీరాముడి మార్గం లో నడవాలని సూచించారు. అందరూ ఐక్యంగా ఉండి పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.



# కార్పొరేటర్లను చేర్చుకోవడం కాదు.. నగర అభివృద్ధిలో శ్రద్ధ చూపండి

- మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ కేవలం స్వలాభం కోసమే
- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తీరుపై తీవ్ర ఆగ్రహం
- ప్రతిపక్షాలను ప్రశ్నిస్తే కేసులు పెట్టడం హీనమైన చర్య
- బీజేపీ గెలిచిన డివిజన్లలో అభివృద్ధిపై ఆంక్షలు..
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్



**మంచిర్యాల, మార్చి 27 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల నగర పాలక సంస్థలో కార్పొరేటర్లను చేర్చుకోవడంలో ఉన్న శ్రద్ధ నగర అభివృద్ధిపై చూపిం చాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడారు. మున్సిపల్ కార్పొరేషన్ ముసాయిదాలో పే ర్కొన్న అంశాలు, కేటాయింపులు కేవలం స్వలాభం కో సం మాత్రమే ఉన్నాయని, ప్రజలకు కార్పొరేషన్ అభి వృద్ధిపై ఏమాత్రం చేరువలో లేవని ఎద్దేవా చేశారు. ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు సేకరించకుండా ఇటీ వల చుట్టు పక్కల ఉన్న గ్రామాలను మారుమూల ప్రాంతాలను కార్పొరేషన్‌లో విలీనం చేసిన విషయం మర్చిపోయి కేవలం వారి స్వలాభం కోసమే కార్పొరేష న్ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారన్నారు. జిల్లాలో ము గ్గురు ఎమ్మెల్యేలు ఉండి కూడా అసెంబ్లీలో మంచి ర్యాల అభివృద్ధి విషయంపై మాట్లాడకపోవడం సరైం ది కాదన్నారు. అలాగే మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేం సాగర్‌రావు వర్క్ ఆర్డర్, వర్క్ ఎస్టిమేషన్ లేకుండా అభివృద్ధి పేరుతో రోడ్లకిరుపక్కల ఉన్న వ్యాపారుల స్థలాలను కూల్చివేయడం హీనమైన చర్య అన్నారు. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి బెదిరింపుల కు పాల్పడుతున్నారని, ఇటీవల గెలిచిన బీజేపీ ప్రజా ప్రతినిధులను బెదిరించి వారిని పార్టీలో చేర్చుకోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు. బీజేపీ గెలిచిన ప్రాంతా ల్లోని డివిజన్‌లలో అభివృద్ధి విషయంలో ఆంక్షలు విధి స్తూ ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు ఇలాంటి చర్యలు మానుకోకపోతే నిరసన కార్యక్రమా లు చేపడతామన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎనగందుల కృష్ణమూర్తి, దుర్గం అశోక్, వెంకటేశ్వర్ రావు, శ్రీదేవి, కమలాకర్‌రావు, సదానందం, శ్రీనివాస్, సరిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పోరాటంతోనే రైల్వే
# అండర్ బ్రిడ్జి పనులు పున:ప్రారంభం




**ఆదిలాబాద్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**
తమ పోరాటం వల్లనే తాంసి బస్టాండ్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి పనులు పున:ప్రారంభం అయ్యాయని మాజీ మంత్రి, బీఆ ర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని తాంసి బస్టాండ్ వద్ద జరుగుతున్న అండర్ బ్రిడ్జి పనులను పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా పనులు జరుగు తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఇబ్బందులు లేకుండా త్వరగా పనులను నాణ్యత పాటిస్తు పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ.. బీజేపీ ఎంపీ, ఎమ్మె ల్యేలు మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకోని ఓట్ల కోసం రైల్వే పనులను ప్రారం భించి అర్ధంతరంగా వదిలేశారని ఆరోపించారు. దీంతో రైల్వే ట్రాక్ కు అటువైపుగా ఉన్న వివిధ కాలనీల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దీంతో తమ పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజుల క్రితం పోరాటలు చేస్తే తప్ప పనులు ప్రారంభించలేకపోయారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యా సం నర్సింగ్ రావు, మార్శెట్టి గోవర్ధన్, ప్రహ్లాద్, నారాయణ, మహేందర్, ధమ్మపాల్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్
### ఒక మహిళకు నాలుగు సంబంధాలు

**నిర్మల్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్యామ్ గడ్‌లో ఈనెల 24 హత్యకు గురైన గజానన్ కేసును చేదించినట్టు నిర్మల్ ఏఎస్‌పి సాయికిరణ్ తెలిపారు. శుక్రవారం వివరాలు వెల్లడించారు. పట్టణానికి చెందిన తిరుమల అనే మహిళ ఒకరికి తెలియకుండా ఒకరితో నాలుగు అక్రమ సంబంధాలను కొనసాగించింది. ఇందులో గజానంద్ గద్వాల్ శ్రీని వాస్ వెంకటేష్ రాజులు ఉన్నారు. గజానంద్ తిరుమల విషయంలో మిగతా ముగ్గురుతో తరచుగా గొడవపడేవారు. తిరుమల అనే మహిళ తనకు మాత్రమే చెందిందని గొడవపడి మిగతా ముగ్గురితో ప్రతిరోజు న్యూస్ చేసేవారు. ఈ విషయాన్ని గమనించిన తిరుమల గజానను హత్య చేయాలని నిర్ణయించుకుంది. దీనికి గడుపాల్ శ్రీనివాస్ వెంకటేష్ రాజు పూర్తి సహకారం అందించారు. ఈనెల 24 ఇంటికి పిలిపించి అతని తో ఫుల్లు గా మద్యం తాగించి తిరుమల శ్రీనివాస్ వెం కటేష్ రాజు నలుగురు గజానన్ అనే వ్యక్తిని శ్యామ్ గాడ్లోకి బలవంతంగా తీసుకెళ్లారు. అక్కడి కర్రలు బీరు సీసాలు తో దాడి చేసి హత్య చేసి పారిపోయినట్టు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సీసీ కెమెరా ఆధారంగా నిందితులను గుర్తించామన్నారు. ఇందులో ఏఘూద్1 తిరుమల ఏఘూ2 శ్రీనివాస్‌లను అరెస్టు చేయగా మిగతా ఇద్దరు పరారీలో ఉన్నారని ఏఎస్పీ తెలిపారు. వారిని కూడా త్వరలో పట్టుకుంటామన్నారు.



# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

- భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు
- జనసంద్రమైన ఆలయాలు
- మొట్టమొదటిసారిగా టీటీడీ పట్టువస్త్రాల సమర్పణ
- చారిత్రక ఆలయాల్లో వైభవంగా కళ్యాణోత్సవం

**కాగజ్‌నగర్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్‌లో శుక్రవారం శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకొని వివిధ ఆలయాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. కాగజ్‌నగర్ సర్‌సిల్క్ రాంమందిర్ ఆలయం, రైల్వే స్టేషన్ కోదండ రామాలయం, శ్రీ కన్యాక పరమేశ్వరి ఆలయం, ఈ ఎస్‌ఐలోని హనుమాన్ ఆలయంలో, టెంపుల్ కాంప్లెక్సులోని ఆలయంలో, శ్రీ బ్రహ్మంగారి ఆలయంలో సీతారాముల కళ్యాణ వేడుకలు అట్టహాసంగా వేద పండితులు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజ కార్యక్రమం నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని చేపట్టి ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. సిర్పూర్(యు) మండలంలోని ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆలయంలో శ్రీరాముడి కల్యాణం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆనంతరం భక్తులకు జన్నావార్ అనిల్ కుమార్ కుటుంబాం ఆనదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ గ్రామ పటేల్ ఆత్రం సురేఖ ఆనంద్‌రావు దంపతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. జైనూర్ మండల కేంద్రంతో పాటు మారుమూల గ్రామాల్లో శుక్రవారం సీతారాముల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల కేందంలో సీతారాముల విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించారు. ఎస్సై రవికుమార్, సీఐ రమేశ్ పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించారు. రెబ్బెన మండల కేంద్రంతో పాటు గోలేటి, నవేగాం గ్రామాల్లోని కోదండరామాలయాలలో భక్తజన సందోహం మధ్య సీతారాముల కల్యాణం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు సమర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌లు బాబురావు, భరద్వాజ్‌లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. బెజ్జూరు మండల కేంద్రంతో పాటు ఎల్కపల్లి, చిన్నసిద్దాపూర్, సలుగుపల్లి, పాపన్నపేట, అంబగట్టు, బారెగూడ, మర్తిడి తదితర గ్రామాల్లో శుక్రవారం సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. బెజ్జూరు, ఎల్కపల్లి, చిన్న సిద్దాపూర్ తదితర గ్రామాల్లో ఎమ్మెల్సీ దండె విఠల్ పాల్గొని పూజలు నిర్వహించారు. దహెగాం మండల కేంద్రంతో పాటు లగ్గాం, అయినం, చిన్న రాస్పెల్లి, కుంచవెల్లి, ఖర్జీ, గిరివెల్లి, హత్తిని గ్రామాల్లో ఆలయాల్లో సీతారాముల కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చింతలమానేపల్లి మండల వ్యాప్తంగా సీతారాముల కల్యాణ వేడుకలను భాజాభజంత్రీలు, మేళతాళాల చప్పుళ్లు, వేధమంత్రాల సాక్షిగా వైభవంగా జరిపించారు. కర్జెల్లి ఓంకార ఆశ్రమం, డబ్బా, గూడెం, హెటిగూడెం, దిందా, బాబాసాగర్ తదితర గ్రామాల్లో సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు. ఎమ్మెల్సీ దండె విఠల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెంచికలపేట మండల కేంద్రంతో పాటు ఎల్లూరు, చెడ్వాయి, లోడ్‌పల్లి, కొండపల్లి, తదితర గ్రామాల్లో సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా జరిపించారు. అనంతరం ఆలయ ప్రాంగణాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సిర్పూర్(టి) మండల వ్యాప్తంగా సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండె విఠల్ పాల్గొని పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ రామాలయంలో కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. తిర్యాణి మండల కేంద్రంతో పాటు గంభీరావుపేట గ్రామాల్లోని కోదండరామాలయాలలో భక్తజన సందోహం మధ్య సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ అన్న సైన్యం ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ, క్రీడాకారులకు టీ షర్టులు పంపిణీ చేశారు. కెరమెరి మండలంలోని గోయగాం, సావర్‌ఖేడ, ఇందాపూర్, నిశాని, కైరి, అనార్‌పల్లి, సాంగ్వీ, కేలి(కె), కేలి(బి) గ్రామాల్లోని ఆలయాల్లో కన్నుల పండవగా సీతారాముల కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ శంకర్, గ్రామస్తులు పాండురంగ్, అశోక్, గోపాల్, రాందాస్, బాపూజీ తదితరులు పాల్గొన్నారు. కౌటాల మండల కేంద్రంలోని కోదండరామయాలంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం అన్నదానం, శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, రమాదేవి దంపతులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ, నర్సింహస్వామి, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు

### ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

### రామాలయంలో పూజలు నిర్వహించిన ఎస్పీ

### జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

**ఆదిలాబాద్, మార్చి 27 (ప్రభాత సమాచారం):**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డులో గల శ్రీ రామాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం జరిగిన ఈ వేడుకల్లో భాగంగా వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం, పట్టాభిషేక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఎస్పీ భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. రాముడు చూపిన ధర్మ మార్గంలో నడవాలని, ప్రజలందరూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. పండుగ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరఫున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా ప్రధాన దేవాలయాల వద్ద, శోభాయాత్రలు మరియు ర్యాలీలు జరిగే ప్రాంతాల్లోబందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకున్నామని, ప్రజలు పోలీసు శాఖకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వైద్యునిపై దాడి ఘటనలో నిందితులపై కఠిన చర్యలు

### జిల్లాలో వైద్య సేవలకు ఎటువంటి అంతరాయం లేదు

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**



జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యునిపై గురువారం చోటుచేసుకున్న దాడి ఘటనను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తీవ్రంగా ఖండించారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం ఈ మేరకు ప్రకటన విడుదల చేస్తూ, ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడానికి వీల్లేదని హెచ్చరించారు. అరాచకానికి పాల్పడే వారిపై నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఈ ఘటనపై ఇప్పటికే పూర్తిస్థాయి విచారణ కొనసాగుతోందని, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ఘటన నేపథ్యంలో జిల్లాలో వైద్య సేవలకు ఎటువంటి అంతరాయం కలగలేదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు యథావిధిగా పనిచేస్తున్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. సాధారణ ఓపీ సేవలతో పాటు అత్యవసర వైద్య సేవలు కూడా నిరంతరాయంగా కొనసాగుతున్నాయని వివరించారు. ప్రజారోగ్యానికి భంగం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, వైద్యులకు రక్షణ కల్పించడంతో పాటు శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు.



## స్నానపు గదులు

## మరుగుదొడ్లకు భూమి పూజా

### జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్

**జైనూర్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**

సిర్పూర్ యు మండలంలోని పంగిడి గ్రామపంచాయతీలో సీతగొంది ఆత్రం వంశీయుల పెర్సపెన్ వద్ద శుక్రవారం స్నానపు గదులు, మరుగుదొడ్ల కొరకు భూమి పూజ చేసారు. ఈ సందర్బంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాత్ మాట్లాడుతూ, సీతగొంది ఆత్రం వంశీయుల దేవుని దగ్గర ప్రతి ఏడాది అధిక మంది భక్తులు రావడంతో అక్కడ భక్తులకు సౌకర్యం కల్పించాలని మాజీ ఎమ్మెల్యే ఆత్రం.సక్కు గారికి తెలుపగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే ఇక్కడికి వచ్చే భక్తుల కొరకు స్నానపు గదులు, మరుగుదొడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారని మాజీ ఎమ్మెల్యే కు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగిడి సర్పంచ్ ఆత్రం. మీరాబాయి జాలీంషా , మాజీ వైస్ ఎంపిపి ఆత్రం. ప్రకాష్ నాయకులు ఆత్రం అనిల్ కుమార్,పవన్ జన్నావార్, ఆత్రం. మాధవ్ రావ్ కటోడ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

**జన్నారం, మార్చి 27 (ప్రభాత సమాచారం)**



జన్నారం మండలంలోని వివిధ గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు మంగళ వాయిద్యాలతో వేదమంత్రాల సాక్షిగా శ్రీరాములోరి కల్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు ఆధ్యాత్మిక శోభను విరజింపజేసింది ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు కళ్యాణమనంతరం ఆలయాలలో అన్నదాన ప్రసాదం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు ఎన్నడూ లేని విధంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

## సీతారాములకు పట్టు వస్త్రాల సమర్పణ

**ఆసిఫాబాద్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**

జన్కపూర్‌లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల నడుమ ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ వేడుకలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి తనయుడు, యువ నాయకుడు కోవ సాయినాథ్ తన సతీమణి హారికతో కలిసి పాల్గొన్నారు. వారు స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులపై దుష్ప్రచారం

## వర్షాకాలంలోపే పనులు పూర్తి చేస్తామన్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్

**ఆదిలాబాద్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**

రైల్వే అండర్ బ్రిడ్జి పనులు పూర్తికావని ఎవరైతే ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారో వా రు ఇక్కడ జరుగుతున్న పనులను చూసైనా కళ్లు తెరవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ లోని తాంసి బస్టాండ్ వద్ద కొనసాగుతున్న రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను శుక్రవారం రైల్వే అధికారులు, బీజేపీ కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించా రు. పనుల పురోగతిపై అక్కడి అధికారులను అడిగి



తెలుసుకున్నా రు. పనుల్లో నాణ్యత పాటించేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. గత పదేం డ్లు పాలించిన బీఆర్ఎస్, రెండుళ్ళగా పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం కోసం ఒక రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. దీంతో కేంద్రం నుంచి ఎంపీ గోడం నగేష్ సహకారంతో 104 కోట్ల 50 లక్షల రూపాయలను తీసుకువచ్చి పనులను చేపడుతున్నామని తెలిపారు. రైల్వే అండర్ బ్రిడ్జి పనులపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చే స్తుందని మండిపడ్డారు. వర్షకాలం ప్రా రంభంలోపే నిర్మాణ పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పద్మవార్ రాకేష్, శ్రీకాంత్, గంట జీవన్, ధోని జ్యోతి, నాయకులు హనుమండ్లు, కృష్ణయాదవ్, శివ పాల్గొన్నారు.



## బెజ్జూర్‌లో 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

**బెజ్జూర్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండలంలోని 108 అంబులెన్సును ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సాంమ్రాట్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఎండ తీవ్రతలు ఎక్కువగా ఉన్నందున ఎండ దెబ్బకు గురైయే పెషేంట్ కి అందించవలసిన చికిత్స గురించి తీసుకోవలనిన జాగ్రత్తల గురించి వివరించారు. అంబులెన్సు ఎప్పుడు మండలంలో అందుబాటులో ఉండాలని, కేసు వచ్చిన వెంటనే స్పందించి త్వరగా పెషేంట్ దగ్గరకి చేరుకొని చికిత్స అందింస్తు దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించాలని ఈ ఎమ్ టి మధుకర్, పైలేట్ సతీష్ కు సూచించారు. అంబులెన్స్ కండిషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడూ అందుబాటులో ఉండి అత్యవసర సమయంలో 108 సేవలు అందించాలని విధుల్లో నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు.

## వెల్గి గ్రామంలో వైద్య శిబిరం

**వాంకిడి, మార్చి 27 (ప్రభాత సమాచారం)**

వాంకిడి మండలం రింగారిట్ గ్రామ పంచాయతీ పరిధిలోని వెల్గి గ్రామంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వ హించారు. గ్రామంలో 16 మం దికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా వాంకిడి ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్ మాట్లాడుతూ... గర్భిణీలు ప్రతి నెల క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల ని సూచించారు. అలాగే ఎండలు తీవ్రం కావడంతో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు ఉద యం 10 గంటలలోపు ఇంటికి చేరుకోవాలనిసూచించారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త కమల, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## రేపటి బంద్‌కు మద్దతు

**నిర్మల్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పిల్లల వైద్యుడు డాక్టర్ సంతోష్ రాజ్ పై జరిగిన దాడికి నిరసనగా శనివారం నిర్వహిస్తున్న నిర్మల్ బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఫార్మసీ కౌన్సిల్ స్టేట్ డైరెక్టర్, నిర్మల్ జిల్లా మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల ప్రమోద్ తెలిపారు. కులమతాలకతీతంగా నిర్మల్ బంద్ కు ప్రజలందరూ స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలని కోరారు. డాక్టర్లపై జరుగుతున్న దాడులను ఖండించాలని కోరారు.



## మద్యం మత్తులో గొంతు కోసుకున్న యువకుడు

**వాంకిడి, మార్చి 27 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం జిల్లా వాంకిడి మండలంలోని ఇందాని గ్రామానికి చెందిన దుర్గం వెంకటేష్ అనే యువకుడు మద్యం మత్తు గొంతు కోసుకున్నాడు. స్థానికులు గమనించి వెంటనే 108 అంబులెన్స్ సమాచారం అందించగా ఈఎన్టీ ప్రవీణ్ యాదవ్ అతని రక్తస్రావంతో జరగకుండా ఫస్ట్ ఎయిడ్ చేసి ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మద్యం సేవించి ఇంట్లో వాళ్ళుతో గొడవ చేయడమే దీనికి కారణమని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు సమాచారం.

# హిందూ పండుగలపై ఆంక్షలు ఎందుకు?




## నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

**నిర్మల్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**

హిందువులు ఏ పండుగ. ఈ ఉత్సవాలు నిర్వహించాలన్న పోలీసుల పర్మిషన్ తీసుకో వాలా. హిందూ పండుగలపై ఆంక్షలు పెట్టి ఇబ్బందులకు గురిచేయడం సరికాదని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ధ్వజమెత్తారు. విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రను శుక్ర వారం ప్రారంభించారు. ఇంతకుముందు ఆన్లైన్‌లో పూజలు నిర్వహించారు. భారతదేశంలో హిందువులు మెజార్టీ ఉన్నప్పటికీ పండుగల విషయంలో లేనిపోని ఫంక్షన్ పెట్టి స్థానిక పోలీసులు డైరెక్షన్లో పండుగలు జరుపుకోవాలని సూచించడం సిగ్గుచేటు అన్నారు. హిందూ ధర్మ పరీక్షలకు భారతదేశ సంస్కృతి పరిరక్షణకు హిందువులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణే ష్ చక్రవర్తి, విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆర్ఎస్ఎస్ ప్రముఖులు డాక్టర్ ప్రమోద్ చంద్ర రెడ్డి విట్టల్ కపిల్ నూకల విజయ్ కుమార్ భూమయ్య తదితరులు ఉన్నారు నిర్మల్ జిల్లా కేంద్రంలో శ్రీరామనవమి వేడుకలను ప్రస్తుతం కొని పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలు ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ పలువురు హిందూ ధార్మిక సంస్థల నేతలు పాల్గొని పెద్ద ఎత్తున రామునికి మద్దతుగా నినాదాలు చేస్తూ కాషాయ జంటలు పట్టుకొని నృత్యాలు చేశారు ఈ కార్యక్రమంలో ఉపేందర్ రెడ్డి సాయికిరణ్ తెలుగు పాల్గొన్నారు.

# బెజ్జూరులో వైభవంగా సీతారాముల కళ్యాణం

**బెజ్జూర్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహిం చారు. బెజ్జూరు మండలంలోని బెజ్జూరు, ఎలుక పెల్లి, కృష్ణ పల్లి పాపన్నపేట, సలుగు పల్లి, చిన్న సిద్దాపూర్ తదితర గ్రామాల్లో సీతారాముల కళ్యాణం మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి గ్రామాల్లో శోభాయాత్ర నిర్వహించి ప్రత్యేక పూజలు



చేశారు. మండల కేంద్రంలోని రంగనాయక దేవాలయం, ఎలుకపల్లి బి.అభయాంజనేయ ఆలయాల్లో ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండేవిటల్ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## మున్సిపల్ అక్రమాలపై విచారణ జరపాలి

**కాగజ్‌నగర్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో జరుగుతున్న ఆర్థిక అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని బీఆర్ఎస్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కమిషనర్ తిరుపతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా పాత ఆమోదాలతో చేపడుతున్న పనులను వెంటనే రద్దు చేయాలని కోరారు. మున్సిపల్ నిబంధనలు పాటిస్తూ ప్రజా ప్రయోజనాలను కాపాడాలని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రాము, మాణిక్యం, వలీ, పోచం, వసీం, నాయకులు సాయి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సేవాలాల్ మందిర్‌లో రాందాస్‌కు సన్మానం

**నిర్మల్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని సేవాలాల్ మందిర్‌లో నవమి సందర్భంగా బంజారా సోదరులు జగదాంబ దేవి పూజను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజలో అధిక సంఖ్యలో పాల్గొన్న బంజారాలు భోగ్ భండార్ నైవేద్యాన్ని దేవికి సమర్పించారు. అనంతరం, నూతనంగా డిసిసి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన రాందాస్ రాథోడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. మంచి సేవలతో మరిన్ని పదవులు చేపట్టాలని వారు కోరగా, అందరికీ అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాందాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ తుకారాం, భీంరావ్, భీంసింగ్, రమేష్, బిక్షపతి పాల్గొన్నారు.




## 48 గంటల్లోనే చోరీ కేసు ఛేదించిన పోలీసులు

### ఇద్దరు నిందితుల అరెస్ట్.. 100 శాతం రికవరీ

### టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. నాగరాజు వివరాల వెల్లడి

**ఆదిలాబాద్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసును పోలీసులు కేవలం 48 గంటల్లోనే ఛేదించి, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి దొంగిలించిన సొత్తును వంద శాతం రికవరీ చేసినట్లు టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. నాగరాజు వెల్లడిం చారు. ఈ నెల 25వ తేదీన పట్టణంలోని మహాలక్ష్మి వాడకు చెందిన దొబ్బల మీనాక్షి ఇంట్లో దొంగతనం జరిగింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. శుక్రవా రం పట్టణంలో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో చిలుకూరు లక్ష్మీ నగర్‌కు చెందిన షేక్ సమీర్ (24), షేక్ అబ్దుల్ ఫయాజ్ (33) ఉన్నా రు. నిందితుల వద్ద నుంచి దొంగిలించిన రెండు వెండి పట్టీలు, పలు రోల్డ్ గోల్డ్ ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని రిమాండ్‌కు తర లించారు. ఫిర్యాదు అందిన రెండు రోజుల్లోనే కేసును ఛేదించి, నిందితులను పట్టుకోవడమే కాకుండా పూర్తిస్థాయిలో రికవరీ చేసినందుకు జిల్లా ఎస్పీ పోలీసు బృందాన్ని అభినందించారు. ఈ కేసు ఛేదనలో ఎస్సై అఖిల్ మరియు ఇతర సిబ్బంది కీలక పాత్ర పోషించారు.

## ఆర్టీసీలో ప్రైవేటు బస్సులను తరిమి కొడతాం

### జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న

**ఆసిఫాబాద్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ)లో ప్రైవేటు ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టడాన్ని ఆర్టీసీ కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తమ డిపోలు, విలువైన స్థలాలను ప్రైవేటు బస్సులకు అప్పగించడాన్ని నిరసిస్తూ, ఈ నెల 30న రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఎలక్ట్రిక్ బస్సుల డిపోల ముందు ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శనలు చేపట్టనున్నట్లు జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ థామస్ రెడ్డి తెలిపారు. ఆర్టీసీ స్థలాల్లో ఆర్టీసీ బస్సులే నడవాలని, ప్రైవేటు బస్సులకు చోటు లేదని వారు డిమాండ్ చేస్తున్నారు.











# కల్యాణ వైభోగమే

## కన్నుల పండువగా సీతారాముల కల్యాణం

## పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు

## నేడు మహా పట్టాభిషేకం... హాజరుకానున్న గవర్నర్



దక్షిణ అయోధ్య భద్రాద్రిలో శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రీరాముడు సీతమ్మతల్లిని మనువాడిన ఘట్టం కన్నులరా తిలకించిన భక్తజనం పులకించిపోయారు. ఆద్యంతం శ్రీరామ నామంతో భద్రగిరి మారుమోగింది. మిథిలా స్టేడియం వైకుంఠాన్ని తలపించగా.... ప్రత్యేకంగా అలంకరించిన శిల్పకళా శోభితమైన కల్యాణ మండపంలో నిర్వహించిన రామయ్య కల్యాణం చూసి భక్తులు భక్తి పారవశ్యంతో ఆనందపరవశులయ్యారు. తమ ఆరాధ్య దైవమైన శ్రీరాముడు సీతమ్మ తల్లిని పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెగా చూసి తరించారు . స్వామివారి కల్యాణం తిలకించడానికి ఉభయ తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా, పొరుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు భద్రాద్రి తరలివచ్చారు. వేద పండితుల మంత్రోచ్చారణలు.. కల్యాణ తంతును ఆద్యంతం వర్ణిస్తూ పండితుల ప్రసంగాలు... మంగళ వాయిద్యాలతో మిథిలా స్టేడియం వైకుంఠాన్ని తలపించింది. శ్రీరాముని కల్యాణం చూడటమే మహద్భాగ్యంగా భావించిన భక్తులు అభిజిత్ లగ్నంలో రామయ్య, సీతమ్మ వార్ల జిలకర బెల్లం కల్యాణ తంతు చూసి పరవశులయ్యారు.

ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యా హవచనం నిర్వహించి రామయ్యకు అభిముఖంగా సీతమ్మ వారిని ఆశీనులను చేశారు. ప్రవరణ, మోక్షబంధనం, యజ్ఞోపవీతం, వర పూజ, స్వామి వారికి ప్రత్యేక అలంకారాలు నిర్వహించి మధుపర్కాలు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తరామదాసు చేయించిన పచ్చల పతకం వరుడైన రామయ్యకు, చింతాకు పతకం వధువు సీతమ్మకు, శ్రీరామమాడను లక్ష్మణ స్వామికి అలంకరింపజేశారు. ఈ సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం మండపంలోని భక్తులకు దేవస్థానం పండితులు కల్యాణ ప్రాశస్త్యాన్ని వివరించారు. సరిగ్గా 12గంటలకు భక్తుల జయ జయ ధ్వానాల మధ్య అభిజిత్ లగ్నంలో వధూవరుల శిరస్సుపై జీలకర్ర బెల్లం ఉంచారు. దశరథ మహారాజు, జనక మహారాజు, భక్త రామదాసు చేయించిన మూడు తాళిబొట్లు గల మంగళ సూత్రం భక్తులకు అర్చకస్వాములు చూపించి సరిగ్గా 12.06 నిమిషాలకు మాంగల్యధారణ జరిపించారు. అనంతరం నూతన వధూవరులకు ఆండాళ్లమ్మ, శ్రీరంగనాథుని ప్రబోధంతో వైష్ణవ సంప్రదాయంగా పూల బంతులాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తరువాత తలంబ్రాల కార్యక్రమాన్ని 12.15కి కన్నుల పండువగా నిర్వహించి అష్టోత్తర హారతి స్వామి వారికి సమర్పించి కల్యాణ తంతు ముగించారు. కల్యాణంలో ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

### నేడు మహా పట్టాభిషేకం

సీతారాముల కల్యాణం శుక్రవారం ఘనంగా నిర్వహించగా మరుసటి రోజు శనివారం భద్రాద్రి రామయ్యకు కల్యాణం జరిగిన వేదిక పైనే మహా పట్టాభిషేకం ఘనంగా నిర్వహించనున్నారు. మహా పట్టాభిషేకం మహోత్సవానికి తెలంగాణా రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.











# సూర్య కెరీర్ మారుతుందా?



సూర్య నటించిన కరుప్ప సినిమా రిలీజ్ కు రెడీ అవుతున్న నేపథ్యంలో, ఈ ప్రాజెక్ట్ చుట్టూ ఆసక్తికరమైన చర్చలు నడుస్తున్నాయి. ముఖ్యంగా ఇది సూర్య కెరీర్‌లో ఒక కీలక మలుపుగా మారుతుందా అనే ప్రశ్న ఇప్పుడు అభిమానుల్లో ఎక్కువగా వినిపిస్తోంది. గత కొన్ని సినిమాలుగా ఆయన చేసిన ప్రయోగాలు విమర్శకుల ప్రశంసలు పొందినా, ఫ్యాన్స్ కోరుకునే సూర్య మాత్రం కనిపించలేదనే భావన ఉంది. ఈ నేపథ్యంలో కరుప్ప ఆ లోటును తీర్చగలదా అన్నది ఇప్పుడు ప్రధాన చర్చాంశంగా మారింది.డైరెక్టర్ ఆర్జే బాలాజీ ఈ సినిమాను కేవలం కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా మాత్రమే కాకుండా, ఒక స్పష్టమైన సోషల్ మెసేజ్ తో తెరకెక్కించినట్లు చెప్పడం ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం తమిళ సినీ పరిశ్రమలో హీరోలను ఎక్కువగా రౌడీలు లేదా పోలీసులుగా చూపించే ట్రెండ్ పెరిగిందని, దీంతో పాత్రల్లో సహజత్వం, వైవిధ్యం తగ్గిపోయిందని బాలాజీ అభిప్రాయపడుతున్నారు. కరుప్ప ద్వారా సాధారణ మనుషుల కథలను, రోజువారీ జీవితానికి దగ్గరగా ఉండే పాత్రలను తెరపైకి తీసుకురావడానికి బాలాజీ ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది.అయితే, సినిమా ప్రమోషన్స్ మాత్రం మరింత పెద్ద చర్చకు దారితీస్తున్నాయి. ఈ సినిమా రిలీజ్ కు ముందే భారీ స్థాయిలో హైప్ క్రియేట్ అవుతోంది. ఇంటర్వ్యూలు, ఈవెంట్లు, స్టేట్మెంట్స్ ఇవన్నీ కరుప్ప సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. కానీ ఇదే అంశం ఇప్పుడు రిస్క్‌గా మారే అవకాశం కూడా ఉంది. అంచనాలు ఎక్కువైపోయి, తర్వాత సినిమాలోని కంటెంట్ వాటిని అందుకోలేకపోతే నెగటివ్ టాక్ వేగంగా వ్యాపించే ప్రమాదం ఉంది. అందుకే కొందరు విశ్లేషకులు ప్రమోషన్స్‌లో కొంత నియంత్రణ అవసరమని సూచిస్తున్నారు.ఇక బడ్జెట్ పరంగా చూస్తే, కరుప్ప ఓ భారీ ప్రాజెక్ట్‌గా నిలుస్తోంది. తన గత సినిమాతో పోలిస్తే దాదాపు 15 రెట్లు ఎక్కువ ఖర్చు పెట్టారని ఆర్జే బాలాజీ వెల్లడించారు. ఇది సినిమా స్కేల్, ప్రొడక్షన్ వాల్యూస్ ఎంత పెద్దగా ఉన్నాయో చూపిస్తోంది. అయితే అదే సమయంలో ఇది ఒక పెద్ద రిస్క్ కూడా. భారీ పెట్టుబడిని రికవర్ చేయాలంటే సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకోవాల్సి ఉంటుంది.ఫ్యాన్స్ పరంగా చూస్తే, కరుప్పపై ఎక్స్‌పెక్టేషన్స్ స్పష్టంగా కనిపిస్తున్నాయి. సోషల్ మీడియాలో సూర్యకు మళ్లీ పాత ఇమేజ్ వస్తుందని, ఈ సినిమా ఆయనకు స్ట్రాంగ్ కంబ్యాక్ అవుతుందని భావిస్తున్నారు. చాలా కాలంగా మిస్సైన సూర్యను తిరిగి చూడాలనే కోరిక అభిమానుల్లో ఉంది. ఆ ఎమోషన్ ఈ సినిమాకు పెద్ద ప్లస్‌గా మారే అవకాశం ఉంది. మరి మే 14న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.





# ఏప్రిల్ 2న రణబీర్ రాముడి విశ్వరూపం!

భారతీయ సినీ చరిత్రలో ముందెన్నడూ లేని విధంగా దాదాపు 4000 కోట్ల భారీ బడ్జెట్ తో 'రామాయణం' సినిమా తెరకెక్కుతోంది. హాలీవుడ్ మీడియాలో కూడా ఈ ప్రాజెక్ట్ గురించి కథనాలు వచ్చేలా గట్టిగానే ప్లాన్ చేశారు. నితేష్ తివారీ దర్శకత్వంలో రణబీర్ కపూర్, సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. అయితే శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఏదైనా గ్లింప్స్ వస్తుందని ఆశించిన అభిమానులకు నిరాశే ఎదురైంది.నిజానికి శ్రీరామనవమి రోజున రాముడికి సంబంధించిన అప్‌డేట్ వస్తే దానికి వచ్చే మైలేజ్ వేరుగా ఉంటుంది. కానీ మేకర్స్ మాత్రం ఏప్రిల్ 2న హనుమాన్ జయంతి రోజున 'రామ' గ్లింప్స్ విడుదల చేస్తామని ప్రకటించారు. ఈ నిర్ణయంపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శ్రీరామనవమి పండుగ రోజే అసలు సిసలైన ప్రమోషన్ మొదలుపెట్టాల్సింది పోయి, గ్యాప్ తీసుకోవడం ఏంటని నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. మార్కెటింగ్ పరంగా ఇది సరైన ప్లాన్ కాదని ట్రేడ్ వర్గాల్లో కూడా చర్చ జరుగుతోంది.హనుమాన్ జయంతి నాడు గ్లింప్స్ విడుదల చేయడం అనేది కొంత రిస్క్ తో కూడుకున్న విషయమని విశ్లేషకులు భావిస్తున్నారు. శ్రీరామనవమికి ఉన్నంత క్రేజ్ ఆ రోజున సినిమా అప్‌డేట్‌కు లభిస్తుందా అన్నది సందేహమే. ఒక పక్కా ప్లానింగ్ తో వెళ్లాల్సిన ఇంతటి భారీ బడ్జెట్ సినిమాకు ఇలాంటి చిన్న చిన్న పొరపాట్లు ఇబ్బందిగా మారే అవకాశం ఉంది. ప్రమోషన్స్ విషయంలో మేకర్స్ ఎంచుకున్న ఈ కొత్త రూట్ ఎంతవరకు వర్కవుట్ అవుతుందో చూడాలి. ఈ సినిమాలో రాకింగ్ స్టార్ యష్ రావణుడిగా, సన్నీ డియోల్ హనుమంతుడిగా నటిస్తుండటం ప్రాజెక్ట్ కు వెయిట్ పెంచింది. విజువల్ ఎఫెక్ట్స్ కోసం ఆస్కార్ గెలుచుకున్న సంస్థలు పనిచేస్తున్నాయి. రెండు భాగాలుగా రాబోతున్న ఈ చిత్రం 2026, 2027 దీపావళి ఫెస్టివల్స్ లో విడుదల కానుంది. టెక్నికల్ గా సినిమా ఎంత స్ట్రాంగ్ గా ఉన్నా, ఆడియన్స్ కు చేరువ కావడంలో మార్కెటింగ్ స్ట్రాటజీ కూడా అంతే ముఖ్యం. టీమ్ ఇప్పుడు హనుమాన్ జయంతి రోజున రాబోయే గ్లింప్స్ ద్వారా ఈ విమర్శలన్నింటికీ సమాధానం చెప్పాలని చూస్తోంది.ఏప్రిల్ 2న రాబోయే ఆ గ్లింప్స్ లో రణబీర్ కపూర్ రాముడి లుక్ ఎలా ఉంటుందనేది ఇప్పుడు ఇంట్రెస్టింగ్ గా మారింది. ఒకవేళ ఆ విజువల్స్ గనుక ప్రేక్షకులను మెప్పిస్తే ఇప్పుడు జరుగుతున్న నెగిటివ్ చర్చ మొత్తం ఆగిపోయే ఛాన్స్ ఉంది. దైవత్వంతో కూడిన ఒక గొప్ప కథను ఇంత భారీ ఖర్చుతో తీస్తున్నప్పుడు చిన్న పొరపాట్లు కూడా పెద్దగా కనిపిస్తాయి. హనుమాన్ జయంతి నాడు రాముడి విశ్వరూపాన్ని మేకర్స్ ఎలా చూపిస్తారో వేచి చూడాల్సిందే.

# శ్రీలీల బాలీవుడ్ ఎంట్రీ

టాలీవుడ్ సెన్సేషనల్ బ్యూటీ శ్రీలీల ప్రస్తుతం తన కెరీర్‌లో ఒక గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోంది. 'పెళ్ళి సందడి', 'ధమాకా' వంటి సినిమాలతో టాలీవుడ్‌లో తిరుగులేని క్రేజ్ సంపాదించుకున్న ఈ భామకు, ఇటీవల వరుస పరాజయాలు పెద్ద దెబ్బ తీశాయి. తాజాగా విడుదలైన 'ఉస్తాద్ భగత్ సింగ్' కూడా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మెప్పించకపోవడంతో శ్రీలీల ఆశలన్నీ అడియాశలయ్యాయి. ఒకప్పుడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా వెలిగిన ఈమె చేతిలో ప్రస్తుతం ఒక్క క్రేజీ తెలుగు ప్రాజెక్ట్ కూడా లేకపోవడం గమనార్హం. అందుకే ఇప్పుడు ఈ ముద్దుగుమ్మ తన దృష్టిని బాలీవుడ్ వైపు మళ్ళించింది. ఆ వివరాలు చూద్దాం ..టాలీవుడ్‌లో వరుస షాక్‌లు: శ్రీలీల కెరీర్ ఒకప్పుడు రాకెట్ లా దూసుకుపోతుందనుకున్నారు అందరూ. ఆమె డ్యాన్స్, ఎనర్జీకి ఫిదా అయిన స్టార్ హీరోలందరూ తమ సినిమాల్లో ఆమెనే హీరోయిన్‌గా తీసుకోవాలని పోటీ పడ్డారు. కానీ, కథల ఎంపికలో జరిగిన పొరపాట్లు ఆమెను ఇబ్బందుల్లోకి నెట్టాయి. 'ఆదికేశవ', 'స్కంద', 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' వంటి సినిమాలు వరుసగా ఫ్లాప్ అవ్వడం శ్రీలీల మార్కెట్‌ను దెబ్బతీసింది. తాజాగా వచ్చిన పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' కూడా ఫెయిల్ అవ్వడంతో టాలీవుడ్ మేకర్స్ ఈమె వైపు చూడటానికి కాస్త ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.తెలుగులో అవకాశాలు తగ్గుతున్న క్రమంలో శ్రీలీల ఇప్పుడు బాలీవుడ్ ఎంట్రీతో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. బాలీవుడ్ యంగ్ స్టార్ కార్తీక్ ఆర్యన్ సరసన ఒక భారీ ప్రాజెక్ట్‌లో నటించే అవకాశం దక్కించుకుంది. హిందీ మార్కెట్ లో ఈ సినిమా కనుక క్లిక్ అయితే, శ్రీలీల రేంజ్ మళ్ళీ మారిపోవడం ఖాయం. గ్లామర్ పరంగా, డ్యాన్స్ పరంగా బాలీవుడ్ ప్రేక్షకులను ఆకట్టుకోవడం శ్రీలీలకు పెద్ద కష్టమేమీ కాదు. ఇక మరి ఈ బాలీవుడ్ బ్రేక్ ఆమె కెరీర్‌ను మళ్ళీ ట్రాక్ లోకి ఎక్కిస్తుందో లేదో వేచి చూడాలి.సినిమా ఇండస్ట్రీలో హిట్లు, ఫ్లాపులు సహజం. ఒకప్పుడు టాప్ లో ఉన్న హీరోయిన్లు కూడా ఇలాంటి కష్టకాలాన్ని చూసినవారే. శ్రీలీలకు ఉన్న టాలెంట్, డ్యాన్సింగ్ స్కిల్స్ మరే హీరోయిన్‌కు లేవనే చెప్పాలి. కేవలం ఒక సాలిడ్ హిట్ పడితే చాలు, మళ్ళీ శ్రీలీల డేట్స్ కోసం నిర్మాతలు క్యూ కడతారు. బాలీవుడ్ మరియు కోలీవుడ్ ప్రాజెక్టులు ఆమెకు ఆ ఊపును ఇస్తాయని ఫ్యాన్స్ గట్టిగా నమ్ముతున్నారు. ఇక మరి శ్రీలీల తన సెకండ్ ఇన్నింగ్స్‌ను ఎంత పవర్‌ఫుల్‌గా స్టార్ట్ చేస్తుందో రాబోయే రోజుల్లో చూడాలి!







# వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

### ఆధ్యాత్మిక శోభలో ఆదిలాబాద్ - ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్న ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మెల్యే పాయల శంకర్

**ఆదిలాబాద్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగ రంగ వైభవంగా జరిగాయి. శుక్రవారం పట్టణంలోని పాత హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల శ్రీ సీతారామాంజనేయ దేవా లయం మరియు తీర్పెల్లి రామాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కనుల పండువగా సాగింది. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ కూడా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జిల్లా ప్రజ లకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. లోక కల్యాణం కోసం రాముడు చూపిన ధర్మ మార్గం అందరికీ ఆదర్శనీయమని వారు పేర్కొన్నారు. ప్రతీ పండగను పట్టణ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీదేవి, నాయబ్ తహసీల్దార్ శ్రీవాణి, స్థానిక కౌన్సిలర్లు సుష్మ, ఓం ప్రకాష్ జైస్వాల్, ఆర్.ఐ. యాజ్వేందర్ తో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీలు అన్ని ఏర్పాట్లు చేయగా, ఎక్కడా ఇబ్బందులు కలగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

# జాతీయస్థాయిలో మరోసారి నిర్మల్ జిల్లా సత్తా



### కలెక్టర్ సహా ముగ్గురు జిల్లా అధికారులకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డులు నేడు ఢిల్లీలో అవార్డుల ప్రదానం

**నిర్మల్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**

జాతీయస్థాయిలో నిర్మల్ బ్రాండ్ మోత మోగింది. కలెక్టర్ సహా ముగ్గురు జిల్లా అధి కారులు ప్రతిభను కేంద్రం గుర్తించింది. జాతీయస్థాయి ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డుల ను నిర్మల్ జిల్లా సొంతం చేసుకోబోతున్నది. శనివారం ఢిల్లీలో జరుగుతున్న అవా ర్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రుల చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ సహా ముగ్గురు అధికారులు ఈ అవార్డులను అందుకోబోతున్నారు. విశే షం ఏమి టంటే... ఒకేసారి జాతీయస్థాయిలో నాలుగు ప్రధాన శాఖలకు అత్యంత ప్రతిష్టాత్మక అవార్డులు దక్కుతుండటమే. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సహా నిర్మల్ ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల, జిల్లా వైద్యా ధికారి డాక్టర్ కే రాజేందర్, జిల్లా గ్రామీణ అభి వృద్ధి అధికారి విజయ లక్ష్మి లు అవార్డులు అందుకోనున్నారు. ఐఏఎస్ అధికారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ప్లానింగ్‌ను క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం మాత్రమే చేస్తారన్న ప్రచారానికి భిన్నంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ తన సొంత ఆలోచనలతో అమలు చేసిన కార్యక్రమాలు జాతీయస్థాయిలో విశేషంగా ఆకట్టుకు న్నాయి. మరోవైపు ఎస్పీ జానకి షర్మిల సైతం తన సొంత ఆలోచనతో అమలు చేసిన కార్యక్రమాలకు గుర్తింపు దక్కింది. ప్రభుత్వ కార్యక్ర మాల అమలు విజయవంతంగా జరగడంతో పాటు తాము పనిచే స్తున్న ప్రాంతాల్లో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా జిల్లా కలెక్టర్, ఎస్పీ తీసుకున్న సరికొత్త కార్యక్రమాలు జాతీయస్థా యిలో ఆకర్షించినట్లు చెబుతున్నారు. వారి ఇన్నోవేటివ్ థాట్స్ ను క్షేత్రస్థాయిలో అమలు చేసిన జిల్లా అధికారుల సేవలను కూడా అవార్డుల కమిటీ గుర్తించింది. ఇందులో భాగంగానే వారితో పాటు మరో ఇద్దరు జిల్లా అధికారులకు అవార్డులు ప్రధానం చేయనున్నారు. దీంతో జిల్లా ప్రజల్లో, ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగుల్లో హర్షం వ్యక్తం అవుతున్నది.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## ఘనంగా శ్రీరాముడి శోభాయాత్ర

**ముథోల్, మార్చి 27 (ప్రభాత సమాచారం)**

భైంసా పట్టణంలో శుక్రవారం శ్రీరాముడు శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ శ్రీరాముడికి పూజలు చేసి శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్ట ణంలో యాత్రను శాంతియు తంగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూము దత్తాత్రేయ హిందు ఉత్సవసమితి నాయకులు భక్తులు అధిక సంఖ్యను పాల్గొన్నారు.






### వికలాంగుడైన కార్మికుడికి

# రూ.1 కోటి బీమా చెక్కు అందజేత

### యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 'యూఎస్ఎస్ఏ' క్లెయిమ్ పరిష్కారం ఎస్సీసీఎల్ శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో అవగాహన కార్యక్రమం

**మంచిర్యాల, మార్చి 27 (ప్రభాత సమాచారం):**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ ఖాతాదారుల సంక్షేమమే ధ్యే యంగా అందిస్తున్న 'యూనియన్ సూపర్ శాలరీ అకౌంట్' పథకం కింద ఒక కోటి రూపాయల భారీ బీమా క్లెయిమ్‌ను బాధితుడికి అందజేసింది. శుక్రవారం శ్రీరాంపూర్ డివిజన్ సింగరేణి జీఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రమాద బాధితుడికి అండగా సింగరేణి సంస్థలోని ఆర్.కె-1 ఇన్‌క్లైన్‌లో హ్యామర్‌మన్‌గా పనిచేస్తున్న సదాం సత్యనారాయణ ప్రమాదంలో దురదృష్టవశాత్తూ శాశ్వత వికలాంగత్వానికి గురయ్యారు. ఆయనకు యూనియన్ బ్యాంక్ 'సూపర్ శాలరీ అకౌంట్' ఉండటంతో, నిబంధనల ప్రకారం రూ. 1 కోటి ప్రమాద బీమాకు అర్హత పొందారు. క్లెయిమ్ సమాచారం ఇవ్వడంలో కొంత ఆలస్యం జరిగినప్పటికీ, యూనియన్ బ్యాంక్ అధికారులు ఇన్సూరెన్స్ కంపెనీతో ప్రత్యేకంగా సమన్వయం చేసి, బాధితుడికి న్యాయం జరిగేలా చురుకైన పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి శ్రీరాంపూర్ డివిజన్ జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ హైదరా బాద్ జోనల్ హెడ్ ఎం. రవీంద్ర బాబు, కరీంనగర్ రీజినల్ హెడ్ అపర్ణా రెడ్డి తదితరులు పాల్గొని చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగులకు ఆర్థిక రక్షణ కల్పించడంలో యూఎస్ఎస్ఏ వంటి పథకాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ ఖాతా ఉన్న వారికి ఒక కోటి రూపాయల వరకు ప్రమాద బీమా రక్షణ లభిస్తుందని, ఉద్యో గులందరూ ఇలాంటి పథకాలపై అవగాహన కలిగి ఉండాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు ఎన్. సత్యనారాయణ, యూనియన్ బ్యాంక్ నాస్పూర్ బ్రాంచ్ మేనేజర్ బోగే సాగర్, మంచిర్యాల అధికారులు తిరుపతి, ఏఐటీయూసీ నాయకులు కొమురయ్య, ఇతర బ్యాంక్ సిబ్బంది, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కష్టకాలం లో ఖాతాదారుడికి అండగా నిలిచిన యూనియన్ బ్యాంక్ అధికారులను సింగరేణి కార్మికులు, అధికారులు అభినందించారు.